నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
సోమవారం | ఏప్రిల్ 07.2025 | www.navatelangana.com

నేడు ఎన్జీవోల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మంగళవారం స్థానిక పద్మావతీ కాలనీలోని ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలోని సొసైటీ కార్యాలయంలో ఎన్జీవోల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైయ్యే ఇట్టి సమావేశంలో పద్మావతీ, శ్రీనివాస కాలనీలలో కోర్టులో ఉన్న ప్లాట్ల పెండింగ్ కేసులు,గత జనరల్ బాడీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, సర్వే నెంబర్ 201, 202 లోని పూర్తిఅయిన ప్లాట్ల కోర్టు కేసులు తదితర అంశాలపై చర్చించబడునని ఆయన తెలిపారు.కనుక పద్మావతీ, శ్రీనివాస కాలనీలో గృహ, ప్లాట్ల యజమానులు విధిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జై బాపు..జై భీమ్..జై సంవిధాన్

నవతెలంగాణ- మహమ్మదాబాద్



వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జూలపల్లి,మొకర్లబాద్,దేశయి పల్లి గ్రామాలలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగారు.దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి గురించి, ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేయం నారాయణ మాట్లాడుతూ. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ నిర్వీర్యం చేస్తూ ఆ ప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్నా బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముకుందం,అంబేద్కర్ అవార్డు గ్రహీత ఈ పవన్ కుమార్,మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు, ఈసా బస్రావి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం పోరాడడమే బీటీఆర్‌కి నిజమైన నివాళి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కార్మికుల హక్కుల కోసం పోరాడమే బీటీఆర్‌కి నిజమైన నివాళి అర్పించిన వాళ్లం అవుతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో కార్మిక ఉద్యమ నాయకులు సీఐటీయూ అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదీవే 35వ వర్ధంతి సభను పార్టీ టౌన్ కార్యదర్శి చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా " బీటి. రణదివే చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు ప్రసంగిస్తూ కార్మిక ఉద్యమ నాయకులు ,సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు 1970లో మొట్టమొదటి అధ్యక్షులుగా పనిచేశారన్నారు. చదువుతోపాటు రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి స్నేహితులకు రాజకీయాలు వివరించేవారన్నారు. మొదట టెక్స్టైల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, తర్వాత రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించారన్నారు. 1928లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు అయ్యారని నాటి నుండి ఏఐటీయూసీ నాయకులుగా 1969 వరకు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు.జౌళి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కార్మికుల ఉద్యమ నాయకురాలు వి మలా గారిని 1949లో వివాహం చేసుకున్నారని అన్నారు. దేశంలో సగభాగంగా ఉన్న మహిళలు ఉద్యమాల్లోకి రావాలని, వారిని ప్రోత్సహించాలన్నారు.కులం - మతం- లింగం స్త్రీ,పురుష తేడాలతో విడిపోతే కార్మికులు నష్టపోతారనియజమానులకు,పెట్టుబడిదారులకు ,పాలకులకు లాభాలు కార్మిక వర్గానికి నష్టాలు కష్ట కాలం వస్తుందని ఐక్యత చీలకుండా ఉద్యమం నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,సీఐటీయూ టౌన్ కార్యదర్శి రాజకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వీ కురుమూర్తి, వీరాంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు, భరత్,ప్రశాంత్, ప్రేమ్, ఎం ప్రశాంత్, రాజు, శేఖర్,తదితరులు పాల్గొన్నారు

ఘనంగా రాములోరి కళ్యాణం

రెండో భద్రాచలం సిర్సనగండ్ల

- పలువురు రాజకీయ నాయకులు హాజరు
- కళ్యాణానికి తరలి వచ్చిన ప్రజలు
- బస్సులు లేక అవస్థలు పడ్డ ప్రజలు

మన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత వైభోగంగా శ్రీరాములోరి కళ్యాణోత్సవం చారగొండ మండలం సర్సనగండ్లలో ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రధాన ఆలయాల్లో ఈ ఉత్సవాలను అత్యంత ప్రీతిపాత్రంగా జరుపుకుంటారు. సత్యం,ధర్మం వీడకుండా పరిపాలన చేసిన శ్రీరాముడి కళ్యాణం ప్రతిఏటా జరుపుకుంటారు.ఆదివారం అనేక మంది ఉపవాస దీక్షలో ఉండి కళ్యాణం తిలకిస్తారు.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ప్రతి గ్రామంలో శ్రీరాముడి దేవాలయాలుంటాయి. ముఖ్యంగా ఇటిక్యాల మండలం బీచుపల్లి, నాగరకర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని సిరసనగండ్ల, నాగర కర్నూల్, తిమ్మాజీపేట, గుట్టలపల్లి, మహబూబ్ నగర్‌లో టీచర్స్ కాలనీ, రామమందిరం చౌరస్తా దగ్గర, పాలెం, గంగారం, మైసిగండి, తెలకపల్లి మండలం రామగిరి దేవాలయాలలో శ్రీరాముడి కళ్యాణ ఉత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు.కళ్యాణం తర్వాత పట్టాభిషేకం కార్యక్రమం సైతం నిర్వహిస్తారు. ప్రత్యేక దేవాలయాలకు వెల్లేందుకు ప్రజలు వెళ్లాలంటే రవాణా సౌకర్యం అంతంత మాత్రమే.ముఖ్యంగా ఆర్టీసీ సిబ్బంది సైతం శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొంటారు. దీంతో ఎక్కువ మంది కండక్టర్లు, డ్రైవర్లు సెలవులో ఉండటం చేత ఆర్టీసీ బస్సులు పరిమితంగానే నడుస్తున్నాయి.సిరసగండ్ల,బీచుపల్లి వంటి దేవాల యాలకు భక్తులు పోటెత్తారు. ఇక దేవాలయాల దగ్గర సైతం మౌళిక వసతులు ఏర్పాటు చేయడంలో దేవాలయ కమిటీ పూర్తిగా విఫలమైయ్యిందని పలువురు ఆరోపిం చారు. దేవాలయ ప్రాంగణంలో మరుగు దొడ్లు, మంచి నీటి సరఫరా అంతంత మాత్రంగానే ఉంది. ఇటీవల కాలంలో ఊరుకొండ ఆంజనేయ దేవాలయం దగ్గరకు వచ్చిన ఓ భక్తురాలు మరుగుదొడ్లు లేక ఆరబయటకు వెలితే జరిగిన ఘోరం మన కళ్లముందే



నాగర్‌కర్నూల్ జిల్లాలో..మంత్రి,ఎంపీ..





మహబూబ్‌నగర్‌లో..

ఉంది.సీసీ కెమెరాలు, రక్షక భటుల పర్యవేక్షణతో పాటు ప్రతి దేవాలయం దగ్గర షీటీములు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.



నారాయణపేటలో..

భక్తులకు రక్షణ కల్పించాలి

దేవాలయాల దగ్గరకు వచ్చే భక్తులను దేవుడే కాపాడలన్నట్లుగా ఉంది దేవాలయాల కమిటీల పనితీరు. ఊరుకోండలో ఓ భక్తురాలిపై జరిగిన ఘోరం సభ్య సమాజం తలదించుకోవాల్సింది. ఇంత జరిగినా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కనీసం బాధిత కుటుంబాన్ని పరామర్శ చేయకపోవడం దారుణం.ఇప్పటికైనా పోలీసులు దేవాలయాల దగ్గర రక్షణ కల్పించాలి. అదేవిధంగా కనీస సౌకర్యాలు కల్పించాలి.

అల్లోజి, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షులు, బిజనపల్లి

తుర్క కాశలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

- టీజీఎంఎఫ్ సీ చైర్మన్ కొత్వాల్ కు వినతి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



తుర్క కాశ (బీసీ-ఈ)లు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధులు ఆదివారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ కు వినతిపత్రం అందజేశారు. బీసీ-ఈ 14 నంబర్లో తుర్కకాశ, పత్తార్ పోడ్లుగా పిలవబడే ముస్లిం కులస్తులం బండలు కొట్టుకుంటూ అరకొర జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మాకు బీసీ-ఈలో చేర్చినా ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిచేకూరడం లేదన్నారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రాష్ట్రంలో 5 వేల మందికి రూ.లక్ష ఆర్థికసాయం ప్రకటించారని తెలిపారు. ముస్లిం సంచార జాతులకు ప్రత్యేకంగా రూ.5 కోట్లు ఆర్థిక సాయం అందజేస్తామని అనడం సంతోషంగా ఉందన్నారు. మీ హయాంలో మాలాంటి వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు.మైనార్టి బడ్జెట్లో తుర్కకాశలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చైర్మన్ కొత్వాల్ ను ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ జుబేర్, ఉపాధ్యక్షులు షేక్ ఖాజా, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబు బకర్, గౌరవ సలహాదారులు చోటే హుస్సేన్‌మియా, జిల్లా ఇన్చార్జ్ పాష, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీల కోసం ప్రభుత్వం సమగ్ర చట్టం తేవాలి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీల కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి డిమాండ్ చేశారు.. ఆదివారం సంఘం మాజీ అధ్యక్షులు గడ్డం బాలయ్య అధ్యక్షతన 2025 సంవత్సరానికి సంబంధించిన జై భీమ్ హమాలి సంఘం అమిస్తాపూర్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి మాట్లాడుతూ హమాలీ కార్మికుల కొరకు ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలన్నారు.హమాలీ కార్మికుల లోడింగ్ అన్ లోడింగ్ రేట్లను పెంచాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మిక కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన ప్రతి హమాలి కార్మికునికి 5000 పెన్షన్ ఇవ్వాలని కార్మికుల పిల్లలకు ఉచితంగా విద్యా సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు.గౌరవ అధ్యక్షులు వి.కురుమూర్తి, అధ్యక్షులు మాసగళ్ళ ఖాదరయ్య,ఉపాధ్యక్షులు లింగ గల నాగేందర్,ప్రధాన కార్యదర్శి లింగగళ్ళ యాదయ్య,సహాయ కార్యదర్శి లింగగళ్ళ నరసింహులు, కోశాధికారి బొడ్డు వెంకటయ్య, గౌరవ సలహాదారులు నల్లవెల్లి కురుమూర్తి సలహాదారులు లింగగళ్ళ పెద్ద నరసింహులు లింగ గళ్ళ మన్యం ఎన్నికయ్యారు.

జై బాబు... జై భీమ్ జై సంవిధాన్..

నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోని పగిడ్యాల, బల్సురుగొండ,కొండాపూర్,పంచలింగాల తండాలో ఆదివారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంతో పాటు, సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం నుండి నేటి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,అమిషాలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకమైనటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.ఈ దేశం వెనకబడడానికి కారణమే కాంగ్రెస్ అని చెప్పి చెబుతూ రాజ్యాంగాన్ని మార్చాలని సంకల్పంతో మనువాదుల ఉన్నారన్నారు. ఆయన జై బాబు అంటే ఈ దేశ స్వాతంత్ర సమరంలో మహాత్మా గాంధీ ఏ రకమైనటువంటి పాత్ర వహించారు.దేశంలో 200 సంవత్సరాల పాటు నిరంకుశంగా పరిపాలించిన బ్రిటిష్ వారిని దేశం నుండి అహింసా పద్ధతిలో ఉద్యమం చేసిదేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్మా గాంధీ గురించి అవాక్కులు,చవాకులు మాట్లాడుతూ గాంధీ దేశానికి ఏం చేశారు. అని చెప్పి సావర్కర్ సిద్ధాంతంలో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ మనువాదులు మహాత్మా గాంధీని చిన్నగా చేస్తూ మాట్లాడుతూ మహాత్మాగాంధీ వల్లదేశానికి చాలా నష్టం జరిగిందని చెప్పి విద్యార్థులకు యువకులకు సమావేశాలు పెట్టి చెప్పి గాంధీ అంటే దేశ వ్యతిరేకి అని చెప్పి బ్రీడ్ చేయాలనే ఆలోచనతో ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి,పీసీసీ సభ్యులు నరసింహారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత,మాజీ సర్పం చులు అనంత లక్ష్మారెడ్డి,పుల్లారెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రాజు నాయక్ నాయ కులు బాలయ్య, ఆశన్నమన్యపు రెడ్డి,కృష్ణారెడ్డి,కొట్య పాల్గొన్నారు.

మన్యంకొండ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మన్యంకొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని పేదల తిరుపతి మన్యంకొండ దేవస్థానంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే వేద పండితులు వేద ఆశీర్వాదం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సుధాకర్ రెడ్డి, కుర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, మనికొండ నరేంధర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, వెంకట్ రాములు, సిద్ధప్ప, వెంకటయ్య, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రఘు నాయక్, గోవింద్ యాదవ్, దశరథ్, మహేందర్ గౌడ్ , ఎమ్మెల్యే ముఖ్య కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేట కెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌డెస్క్

నవాబు పేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామానికి చెందిన కేశవులు(46) చేపల వేటకు చెరువులోకి వెళ్లి మృతి చెందిన సంఘటన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై విక్రం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకర్లపాడు గ్రామానికి చెందిన కేశవులు చేపల వేటకని శనివారం చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగి చనిపోయాడని ఆదివారం చెరువులో శవమై తేలిన విషయం బయటపడింది.కేశవులు మృతిపై కొడుకు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రం తెలిపారు.

తెలంగాణ విత్తనాల పండుగలో బిఆర్ఆర్ విద్యార్థులు

నవతెలంగాణ జడ్చర్ల



తెలంగాణ విత్తనాల పండుగలో బి ఆర్ ఆర్ విద్యార్థులు ఎంపీ డా. మల్లు రవి మరియు ప్రముఖ సినీ నటుడు నాగినీడు అభినందనలు. ఈ నెల 4,5,6 తేదీలలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి ఎర్త్ సెంటర్ లో ఏర్పాటు చేసిన లితెలంగాణ విత్తనాల పండుగలిలో స్థానిక డా. బి. ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రవీందర్ ,భరత్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. సదాశివయ్య ఆధ్వర్యంలో సుమారు 530 విత్తనాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ పండుగలో దేశం నలుమూలల నుండి అనేక మంది రైతులు, రైతు సంఘాలు, ఇతర సంస్థలు స్టాల్ లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ రంగం నుండి ఒక్కడా. బిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాత్రమే పాల్గొంది.అందరూ పంట మొక్కల విత్తనాలను ప్రదేశిస్తే ఈ విద్యార్థులు గత 3 సంవత్సరాలలో అనేక అటవీ ప్రాంతాల్లో సేకరించిన 530 జాతులకు చెందినవిత్తనాలను ప్రదర్శించారు. మొట్ట స్టాల్ లలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఈ వన్యజాతుల విత్తన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ప్రముఖ సినీనటుడు నాగినీడు గారు, నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి సందర్శించి డా. సదాశివయ్య ను విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య, అధ్యాపక బృందం విద్యార్థుల ను అభినందించారు.

మండల యువకుడికిఉగాది విశిష్ట పురస్కారం...

నవతెలంగాణ-గండీడ్

ఆర్.కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పంచాంగ శ్రవణ మహోత్సవం,ఉగాది పురస్కార మహోత్సవం, శ్రీరామనవమి ఉత్సవాలు హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగామాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి,మూవీ డైరెక్టర్ డియర్ ఆర్కే కళా సంస్కృతిక ఫౌండేషన్ చైర్మన్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన రాయిని రమేష్ గత కొన్ని రోజులుగా మహబూబ్నగర్ ఇన్చార్జిగా పనిచేస్తున్నందున ఆయనకు ఉగాది విశిష్ట పురస్కారం అందించారు.

రామాలయ గుడి నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ బాలానగర్



బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారి ప్రక్కన గల శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో రామాలయ గుడి నిర్మించడానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా రామాలయం గుడి నిర్మాణం కోసం గ్రామ పెద్దలు గుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి రాజు అక్షరాలా 1,11,116/- రూపాయలు గుడి నిర్మాణానికి ఆలయ కమిటీ చైర్మన్ కు అందజేశారు., రామాలయ గుడి నిర్మాణానికి సహకరించిన గుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కేఎస్ఆర్ వెంకటరెడ్డి. రాజేశ్వర్ రెడ్డి కెవి మధు. గురుస్వామి శీను తో పాటు పలువురు ఉన్నారు.

కళ్యాణం.. కమనీయం



జడ్చర్లలో..



రాజాపూర్‌లో..



గండీడ్‌లో..



మిడ్జిల్‌లో..

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడవ వార్డులో గల శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాముల వారి కళ్యాణం బొక్క రాఘవేందర్ మరియు సుధాకర్ రెడ్డి దంపతులు నిర్వహించారు. సీతారాముల కళ్యాణం చూసి భక్తజనం తరించిపోయారు

మహబూబ్‌నగర్ డెస్క్ : రాజాపూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో హనుమాన్ గుడి దగ్గర ఆదివారం రోజున శ్రీరామనవమి సందర్భంగా దాతల సహాయ సహకారాలతో పూజా కార్యక్రమం చేసి అన్న ప్రసాదం చేశారు. కార్యక్రమంలో యువకులతో కలిసి పాల్గొన్నారు.

మిడ్జిల్ :మండల కేంద్రంలో పాటు వాడ్యాల్, మున్ననూరు, బోయిన్పల్లి, వేముల, రాణి పేట, వస్పుల, దోనూర్, బైరంపల్లి, తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు, అంతకుముందుకు శోభా యాత్ర నిర్వహించారు.మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మాజీ సర్పంచ్లు, మంగమ్మ శ్రీనివాసులు, జంగయ్య, శారద వెంకటయ్య,, జంగారెడ్డి, సుమతమ్మ గోపాల్ రెడ్డి, నాయకులు, బొర్రా నవనీత రవి కుమార్, లతాశంకర్, నాయకులు మాధవి బాల్ రెడ్డి,రఘు, యాదయ్య, రాణి శ్రీనివాసులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ :బాలానగర్ మండల పరిధిలోని గ్రామ గ్రామాలలో హనుమాన్ దేవాలయాలలో ,బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల. మోతీగనాపూర్. చిన్న రేవెల్లి,పెద్దరేవెల్లి,బోడజానంపేట,గౌతాపూర్, పెద్దాయపల్లి, గుండెడు, నేరళ్లపల్లి గ్రామాలలో హనుమాన్ దేవాలయాల ఆవరణలో సీతారామ కళ్యాణం జరిగాయి.

గండీడ్:శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని వెన్నచెడ్ చెరువు గుడిబండ పై ఉన్న శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం ఆవరణలో జయమ్మ రాములు గౌడ్ నిర్వహించారు. భక్తులకు మహబూబ్ నగర్ పాల్ కొండ వాస్తవ్యులు లాస్య ఆనంద్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగారి శ్రీనివాస్ రెడ్డి,పీఎసీఎస్ చైర్మన్ గిరామోని లక్ష్మి నారాయణ, భక్తులు, పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : నవాబుపేట మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న రామాలయాలలో హనుమాన్ దేవాలయాలలో సీతారాముల కళ్యాణం గ్రామ పెద్దల సమక్షంలో పురోహితుల సమక్షంలో అంగరంగ వైభవంగా సీతారాముల శోభయాత్ర నిర్వహించారు. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కళ్యాణోత్సవంలో మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి ,నారాయణ సీనయ్య ,గండు చిన్నయ్య, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్ పద్మా రెడ్డి, రాఘవేందర్ రెడ్డి గోవింద్ , నరసింహులు గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్



రాజాపూర్ మండలం చెన్నవేల్లి గ్రామంలో చర్లపల్లి చంద్రయ్య(54) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యువనేత శ్రీచించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాధవెం కట్రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజయ్య, పర్వతయ్య పిట్టల రాములు, పొట్ట నారాయణ, శేకరయ్య, అచ్యుత్ రెడ్డి, జంగయ్య గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | ఏప్రిల్ 7, 2025 | www.navatelangana.com

క్రీడలతో మానసికోల్లాసం



నవతెలంగాణ-వీపనగండ్ల

క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ యువ నాయకుడు, కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్ అన్నారు. చిన్నంబాయి మండలం వెలగొండ గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ పోటీలను ఆయన కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మహాదేవగౌడ్, వెల్లటూరు మాజీ సర్పంచ్మద్దిలేటితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, జానీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బార్ కౌన్సిల్ ఈసీ మెంబర్‌కు సన్మానం



నవతెలంగాణ- పెబ్బేరు

వనపర్తి జిల్లా బార్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదివారం పెబ్బేరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశ్రీనివాస్‌గౌడ్ పాత్రికేయుడుగా పని చేస్తూ న్యాయవాద వృత్తిలో కొనసాగడం అభినందనీయమన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమ నాయకుడు రణధీవే

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



రణదీవే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

కార్మిక ఉద్యమ నాయకుడు బీటీ.రణదీవే అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం కార్మిక ఉద్యమ నాయకుడు, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ.రణదీవే 35వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా ఆంజనేయులు వివిధ రంగాల కార్మికులతో కలిసి రణదివే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కే. సునీత అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన రణధీవే భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఆయన చిన్ననాటి నుంచే చదువుతోపాటు రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి స్నేహితులకు రాజకీయాలు వివరించేవారని అన్నారు. మొదట టెక్స్‌టైల్స్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, తర్వాత రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారన్నారు. 1928లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడైన ఆయన ఏఐటీయూసీ నాయకుడిగా 1969 వరకు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర్యం అనంతరం 1964 ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ విడిపోగా ఆయన సీపీఎం లోనే ఉంటూ ఏఐటియుసిలో చురుకుగా పని చేశారన్నారు. 1970లో ఐక్యతా పోరాటమనే నినాదంతో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) ఏర్పడిందని దానికి సిఐటియుకు మొట్టమొదటి అధ్యక్షుడిగా రణధీవే ఎన్నికయ్యారన్నారు. ఆయన శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని, దేశంలో సగభాగంగా ఉన్న మహిళలు ఉద్యమాల్లోకి రావాలని పిలుపు నిచ్చి ప్రోత్సహిం చారన్నారు. కులం, మతం వ్యక్తిగతంగా ఉండాలని, కుల మతోన్మాదం ఉండరాదన్నారు. కులం, మతం, స్త్రీ,పురుష తేడాలతో విడిపోతే కార్మికులు నష్టపోతారని ఐక్యత చీలకుండా ఉద్యమం నిర్మించాలని పిలుపునిచ్చారు. ఆయన కులం, వర్గం, ఆస్తి సంబంధాలు అనే పుస్తకాన్ని రచించారన్నారు. ఆయన జీవించినంత కాలం సోషలిజం స్థాపన కోసం కృషి చేశారన్నారు. అనేక దఫాలు జైలు జీవితం గడిపారని జైల్లో కూడా ఖైదీల సమస్య పరిష్కారం కోసం ఉద్యమించి ఖైదీలకు మార్క్సిస్టు, తత్వశాస్త్రాన్ని బోధించారన్నారు. కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయడమే రణధీవేకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ నాయకులు జి.బాలరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్, బజార్ హమాలీ సంఘం నాయకులు యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జి.మన్యం, సీఐటీయూ నాయకులు ఏం. మన్యం, విజయ్, మాసూమ్, రత్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించండి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్




వనపర్తిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆవాజ్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-వనపర్తి

వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి.జబ్బార్ అన్నారు. పార్లమెంట్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ వనపర్తి లోని అంబేద్కర్ చౌక్‌లో శనివారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతసామరస్యాన్ని ఉల్లంఘించడం, విభజించి పాలించడం ఏమిటని ప్రశ్నించారు. 1995 వక్ఫ్ చట్టం వాక్ఫ్ ఆస్తులను రక్షించి మతపరమైన ధార్మిక ప్రయోజనాల కోసం సరైన పద్ధతిలో నిర్వహించడానికి చట్టపరంగా నియంత్రించే మార్గదర్శ కరణం అందించిందన్నారు. వక్ఫ్ సద్వినియోగం అనధికార విక్రయాలను, దురాక్రమాలను నిరోధించిందని ఆయన గుర్తు చేశారు. సవరించిన చట్టంలో గణనీయమైన మార్పులు చేశారని ఆయన గుర్తు చేశారు. ముస్లిం ఇతరులకు వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో స్థానం కల్పించేలా చట్టంలో సవరణ చేయటం ముస్లింలు తమ మతాన్ని ఆచరించడానికి రాజ్యాంగం కల్పించిన హక్కులపై దాడి చేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వక్ఫ్ చట్టంలో ని సెక్షన్ 40 రద్దు చేయడం ద్వారా వక్ఫ్ ఆస్తుల స్వభావాన్ని నిర్ణయించే అధికారాన్ని వాక్ఫ్ బోర్డు కోల్పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సవరణల వలన ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులు స్వాధీనం చేసుకోవడానికి అవకాశం కల్పించబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక వనరుల ద్వారా చారిత్రాత్మకంగా స్థాపించబడిన వేలకొద్దీ వాక్ఫ్ ఆస్తులను రిజిస్టర్ చేయాలన్న కొత్త ఆదేశంతో వాటిని జప్తు చేయాలని ప్రభుత్వ రహస్య ఎజెండాను బట్టబయలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. వక్ఫ్ ఉన్న అధికారాలను తొలగించడం ద్వారా వక్ఫ్ కూడా సరిగా పనిచేయలేక నిర్వీర్యం అయిపోతుందన్నారు. ఫలితంగా దేశంలో మైనార్టీలను వేధించడానికి బిజెపి తీసుకొస్తున్న చట్టాలలో వక్ఫ్ చట్టం 2024 ఒకటని లౌకిక ప్రజాస్వామ్య విలువలను రక్షించడానికి లౌకిక ప్రజాస్వామ్య వాదులంతా కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు మునిరుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి భాజా, మైనార్టీ నాయకులు మహమ్మద్ రియాజ్, జబ్బార్, జి.దేవేందర్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసుల ఔదార్యం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోనే నాలుగో వార్డులోని పెద్దమ్మ గుడి దారిలో కాలువ నిర్మాణం లేకపోవడంతో మురుగునీరు అంత రోడ్డుపైన ప్రవహి స్తుండడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువ నిర్మాణం చేపడుతామని ఇదివరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారని కానీ కట్టడం గానే శుభ్రం చేయక పోడంతో నీళ్ల మలిచి దోమలకు నిలయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కాలనీవాసులు మాల రఘు, కురుమూర్తి సొంత నిధులతో మురుగునీటిని శుభ్రం చేయించారు. దీంతో కాలనీవాసులు రఘు, కురుమూర్తిని అభినందించారు.

అసలే అంతంత..
అందులో బకాయి..



- జీపీ కార్మికులకు నెల నెలా అందని వేతనాలు
- కుటుంబాలు గడవక ఇబ్బందులు
- కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ నాయకుల డిమాండ్

వారు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం వరకు పనులు చేసినా అందేది అంతంత జీతాలే.. అవి కూడా నెల నెలా అందక.. పూట గడవక.. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలో 14 గ్రామ పంచాయతీలకుగాను 65 మంది, చిన్నంబావి మండలంలో 17 గ్రామ పంచాయతీలో 71 మంది మల్టీ పర్పస్ కార్మికులు పని చేస్తున్నారు. గత ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన గ్రామ పంచాయతీల్లో మల్టీ పర్పస్ కార్మికులను నియమిస్తూ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్ మంజూరు చేసింది. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.9,500 వేతనం చెల్లిస్తుంది. వారు ప్రతిరోజు ఆయా గ్రామాల్లో ఉదయాన్నే 5 గంటలకు లేచి ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి ట్రాక్టర్లో తీసుకెళ్లి డంపింగ్ యార్డ్‌లో వేయడంతో పాటు గ్రామంలోని ప్రధాన వీధులు ఊడుస్తూ, డ్రైనేజీల్లో చెత్త, మురుగును తొలగిస్తూ పరిశుభ్రం చేస్తున్నారు. అలాగే గ్రామంలో తాగునీటి పైప్ లైన్ లీకేజీ అయినచోట గుంతలు తీసి మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఆయా గ్రామాల్లో పల్లె పకృతి వనాలు, హరితహారం కార్యక్రమాల్లో భాగంగా రోడ్ల వెంబడి నాటిన మొక్కలకు వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు పోస్తూ వాటిని సంరక్షిస్తున్నారు. వీటికి తోడు గ్రామాలల్లో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు.

కూలీలకన్నా అధ్వానం..

ఉదయం లేచి రాత్రి వరకు పనులు చేసినా వారికి నెలకు అందేది రూ.9,500 అంటే ఒక రోజుకు రూ.300 మాత్రమే వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు రోజు దాదాపు రూ.1000 సంపాదిస్తారు. అంటే ఉదయం 5 గంటల నుంచి రాత్రి వరకు పనులు చేస్తే వ్యవసాయ కూలీలకన్నా తక్కువ వేతనం వస్తోంది. వచ్చేది తక్కువ వేతనం అయినా 3, 4, నెలకోసారి చెల్లిస్తుండడంతో కుటుంబాల పోషణ భారంగా మారిందని కార్మికులు ఆందోళన చెందు తున్నారు. ఇక పండుగలు వచ్చాయంటే అప్పులు చేయక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని వేతనంతో కుటుంబాలు పోషించడం కష్ట సాధ్యమవుతోందని



కొందరు కార్మికులు విధులు నుంచి వైదొలిగి ఇతర పనులకు వెళ్తున్న సంఘటనలు కూడా గ్రామాల్లో చోటు చేసుకున్నాయి. పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ సీఐటీయూ ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించినప్పుడు వేతనాలు చెల్లిస్తున్నారు. తర్వాత నెలల తరబడి చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీఐటీయూ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించి, వారిని పర్మినెంట్ చేయడంతో పాటు రూ. 26 వేల వేతనం, సబ్బులు, గ్లౌజులు, డ్రెస్సులు పంపిణీ చేయడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



కొందరికి రెగ్యూలర్‌గా వస్తున్నాయి



గ్రామపంచాయతీలో పనిచేసే కొంత మంది మల్టి పర్పస్ కార్మికుల వేతనాలు నెల నెల వస్తున్నాయి. మరి కొంత మంది కార్మికుల వేతన చెక్కులు ఎస్‌టీఓలో వేశాం. మంజూరు కాగానే వారి ఖాతాలోనే జమ అవుతాయి.

- రమణారావు, ఎంపీడీవో చిన్నంబావి మండలం

కనీస వేతనం 26వేలు చెల్లించాలి



గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ కార్మి కులకు కనీస వేతనం అమలు చేయకుండా ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుంది, పెరిగిన ధరలు కనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు చెల్లించి పర్మినెంట్ చేయాలి.

-బాలగౌడ్, సీఐటీయూ మండల కన్వీనర్

నెల నెలా ఇవ్వడం లేదు



గ్రామపంచాయతీలో ఉదయం నుంచి రాత్రి వరకు చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న. అది కూడా నెల నెల రాకపోవడంతో కుటుంబాన్ని పోషించలేక అప్పులు చేయాల్సి వస్తుంది. నెల నెల వేతనం చెల్లించాలి.

- చెన్నమ్మ, పంచాయతీ కార్మికురాలు

ఈఎస్ఐ , పీఎఫ్ సౌకర్యం కల్పించాలి



గ్రామపంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. నెలకు 9,500 మాత్ర మే చెల్లిస్తున్నారు. వేతనాలు పెంచి కుటుంబాలను ఆదుకోవాలి.

- బాలస్వామి, పంచాయతీ కార్మికుడు

ఖాతాలో డబ్బు పడడం లేదు



నవంబర్‌లో వేతనాల కోసం చెక్కులు ఇచ్చారు. వాటిని ఎస్టీవోలో వేసినా ఇప్పట్టి వరకు మా ఖాతాలు డబ్బులు పడలేదు. మల్టీ పర్పస్ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.

- రాజబాబు, కల్వరాల

పూట గడవడం లేదు



నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో పూట గడవడం లేదు. కుటుంబాన్ని పోషించడానికి అప్పులు చేయాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నెల నెల వేతనం చెల్లించాలి.

-పుల్లమ్మ, వెలగొండ

పశు బల ప్రదర్శన పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండలం శాఖాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన పశు బల ప్రదర్శన పోటీలను ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే ఈ పశు బల ప్రదర్శన పోటీలతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంతో ప్రేమతో పశువులను పోషించే పశుపోషకులను ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన పోటీదారులు బాధపడకుండా లోపా లను సరి చేసుకొని మరో పోటీలో విజయం సాధించేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, గోవిందు నాయుడు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



గోపాల్ దిన్నెలో..



గోవర్ధనగిరిలో..

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, గోపాల్‌దిన్నే, కల్వరాల, తూముకుంట, బొల్లారం, బొల్లాపురం , వల్లభాపురం తదితర గ్రామాల్లోని ప్రజలు ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి పూజారుల ఆధ్వర్యంలో సీతా రాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. గోపాల్ దిన్నెలో పాన్‌గల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి దంపతులు, వల్లభాపురం గ్రామంలో రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: పురపాలక కేంద్రంతోపాటు ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం, వీరంపేట ఆంజనేయస్వామి ఆలయం, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు ఉమ్మడి మండలంలోని తాటిపాముల, యాపర్ల, తోమాలపల్లి, వైశాఖపూర్‌తో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణం వైభంగా జరిపించా రు. ఈ సందర్భంగా ఆలయాలలో భక్తులకు అన్న దాన కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

ఆత్మకూర్: ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో వేంకటేశ్వర స్వామి దేవాలయం, జెన్కో కాలనీలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన కల్యాణ మహో త్సవంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి సీతారాముల కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..



మదనాపురంలో..



పెబ్బేరులో..

నేడు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం ఉదయం 10 గంటలకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ అధికారి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం వాసవి క్లబ్ ,వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని అమరచింత రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ కొండ నరేష్ మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పోయిన ఫోన్ రికవరీ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు గ్రామానికి చెందిన మ్యాదరి మహేష్ సెప్టెంబర్ 8న తన మెకానిక్ షాప్ వద్ద మొబైల్ ఫోన్ పోయింది. వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆదివారం ఆత్మకూరు పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్ గద్వాల్‌లో ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసు కొని మహేష్‌కు అప్పగించినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగిలించిన వెంటనే సిఈ ఐ ఆర్ పోర్టల్ లో తమ ఫోన్ వివరాలు నమోదు చేయాలని సూచించారు.

జీఎంఆర్ చొరవతో వాల్మీకి భవనం



నవతెలంగాణ -మదనపురం

దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చొరవతో వాల్మీకి భవనం మంజూరందని నాయకులు అన్నారు. మదనపురం మండలం అజ్జకోలు గ్రామంలో వాల్మీకి భవన నిర్మాణ కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ రూ.5లక్షల ప్రొసీ డింగ్ కాపీని కుల పెద్దలకు ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు సాయిబాబ, వాల్మీకి కమిటీ అధ్యక్షులు కావలి శ్రీనివాసులు, కార్యదర్శి పెద్ద కొండన్న, తోకలి గోకరన్న, బడికిని విష్ణు, మేస్త్రిరాములు, మేస్త్రి బీసన్న,సంజమ్మకుంటవిష్ణు, అశోక్, పరశురాములు, శ్రీనివాసులు, ఎరుగటి రాజు, కురుమూర్తి,తలారికృష్ణ, అంజి, దేవేందర్ నాయుడు, తోకల రవి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి ఎమ్మెల్యేను కలిసిన కల్వరాల నాయకులు



నవతెలంగాణ-వీపనగండ్ల

మండలంలోని తొర్రూరు మండలంలో పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కల్వరాల కాంగ్రెస్ యువ నాయకులు భరత్ చారి మర్యాద పూర్వకంగా కలిసి అభి నందనలు తెలిపి మా గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలకు రావాలని ఆహ్వా నించారు.

బాధిత కుటుంబానికిఆర్థిక సాయం

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోల్లు గ్రామానికి చెందిన రవి గౌడ్ ఆదివారం మృతి చెందాడు. గ్రామ యువకులు మిత్రులందరితో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కరణల ఖర్చుల కోసం రూ. 4వేల సహాయం అందించి ధైర్యానిచ్చారు. పరామర్శించిన వారిలో కావలి అశోక్ కుమార్, ఎర్గటి మహేష్, లక్ష్మణ్, బాలకృష్ణ, కుర్వ విష్ణు, గొల్ల రవి, రాజు, నాగరాజు, గోవింద్, బాలరాజు తదితరులు ఉన్నారు.

ఆధార్ కార్డు లేకుండా అద్దెకివ్వొద్దు : డీఎస్పీ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అచ్చంపేట పట్టణంలోని లాడ్జింగ్‌లు, పరిసర ప్రాంతాల్లోని లాడ్జింగ్ యాజమాన్యు ఆధార్ కార్డు, చిరునామా వివరాలు, ఫోన్ నెంబర్లు లేకుండా ఇతరులకు రూమ్లు అద్దెకు ఇవ్వద్దని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. నల్లమల్ల అటవీ ప్రాంతం, శ్రీశైలంతో పాటు ఇతర ప్రకృతి అందాలు, పుణ్యక్షేత్రాలు పర్యాటక క్షేత్రాలు ఉండడంతో రాష్ట్ర నలుమూల నుంచి వివిధ ప్రాంతాలలో కొత్త వ్యక్తులు వచ్చే అవకాశం ఉంటుంది. లాడ్జింగ్ యజమానులు కచ్చితంగా నియమనిబంధనలు పాటించాలన్నారు. కొందరు లాడ్జింగ్ యజమానులు గుర్తుతెలియని వ్యక్తులకు రూములు అద్దెకు ఇస్తున్నారని తెలిసింది. అదేవిధంగా ప్రతి లాడ్జింగ్‌లో సీసీ కెమెరాలు నిరంతరంగా పనిచేసే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. రూమ్‌లను అద్దెకిచ్చే వారి వివరాలను రోజువారి రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. త్వరలోనే అచ్చంపేట పరిసర ప్రాంతాల్లోని లాడ్జింగ్‌లను పోలీసులు తనిఖీ చేస్తారని హెచ్చరించారు.

పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ



నవతెలంగాణ- చారకొండ

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపాలననే ఉద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడంలో భాగంగా మండలం పరిధిలోని జేపల్లి గ్రామ పంచాయతీలోని రేషన్ షాప్‌లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. సన్న బియ్యం పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శిరాజ్, నృపాల్ నాయక్, మాధవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రామస్వామి, పవన్ నాయక్, జయందర్, శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ నాయక్, డీలర్ ఆల్వాల్ రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- చారకొండ

మండల పరిధిలోని శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో చిలువేరు మల్లప్ప జ్ఞాపకార్థంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు తెలిపారు. శ్రీరామ నవమి పురస్కరించుకొని శిరసనగండ్ల బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు, పేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామన్నారు. ప్రతి ఏటా శ్రీరామ నవమి సందర్భంగా శిరసనగండ్ల గుట్టమీద చిలువేరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నామన్నారు.

కార్మికుల రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయండి'



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కార్మికుల రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలనిభవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కో-కన్వీనర్ దాంగర్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం తాడూరు పరిధిలోని పాపగల్ శిర్సవాడ గ్రామాలలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికుల గ్రామ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా అయన హాజరై మాట్లాడుతూ ఈనెల 9న నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల జిల్లా రెండో మహాసభలను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రం, కేంద్రం నుంచి జిల్లా మహాసభకు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, ఏఐటీయూసీ భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పల్ల దేవేందర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచెల ఆంజనేయులు, పూస చెన్నయ్య, సామ రామచంద్రయ్య, కొత్ర జంగయ్య, ఎస్.కృష్ణయ్య, బాలయ్య, పి.విష్ణు, చెన్నయ్య, కృష్ణయ్య, వివిధ గ్రామాల మేస్త్రీలు కార్మికుల పాల్గొన్నారు.

దినాల షెడ్ ప్రారంభం



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని చేగుంట గ్రామంలో ఊరచెరువు కట్టపైన గోసుల పెద్ద గంగపురి జ్ఞాపకార్థంతో దినాల షెడ్‌ను నిర్మించారు. ఆదివారం అతని ధర్మపతి గోసుల నాగమ్మ, అతని కుమారుడు గోసుల బాలయ్యతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామస్తుల కోసం దినాల షెడ్డు నిర్మించినందుకు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసుల శ్రీశైలం, కిల్లే మల్లయ్య పుల్ల భాస్కర్ రెడ్డి, పుల్ల లోకేష్, నారోతం రెడ్డి, గాలిరాజు, పట్నం నరసింహ, మారేపల్లి వెంకటరెడ్డి, ముక్కిస్ కృష్ణా రెడ్డి, పవన్ రెడ్డి గ్రామస్తులున్నారు.

పిడుగుపాటుకు పాడి ఆవు మృతి



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని ఈరటి లక్ష్మయ్య అనే రైతు యొక్క పాడి ఆవు పిడుగు పాటుకు గురై మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకున్నది. రైతు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలంలో పశువులన్నింటినీ మేపుతుండగా అకాల వర్షం ఉరుములు మెరుపులతో పిడుగుపాటుకు గురై మృతి చెందిందని రైతు తెలిపారు. పాలిచ్చే ఆవు మృతి చెందడం బాధాకరమని, దీని ధర రూ.70 వేలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం చేయాలని రైతు కోరారు.

సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేద ప్రజలకు ఉచిత సన్నబియ్యం పంపిణీని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు అదేవిధంగా మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సూచన మేరకు ఆదివారం మరికల్‌లో సన్నబియ్యం పంపిణీని కాంగ్రెస్ గ్రామ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్, మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు, వార్డు సభ్యులు కొల్లే ఈశ్వర్, బోల్లె జగన్, వడ్డే వెంకటస్వామి, పుట్ట చిన్నయ్య, వడ్డే లింగస్వామి, మారేడు నారాయణ, నక్క స్వామి, కాకం చిన్నయ్య, అశోక్, బీరం చంద్రారెడ్డి, ఏడుపులస్వామి, ఎండి.జాంగిర్, రేషన్ షాప్ డీలర్ నరసింహ పాల్గొన్నారు.

పాత ఊరు రోడ్డుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో పాత ఊరి రోడ్డు పొలాలకు వెళ్లే దారిలో బ్రిడ్జి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. ఆదివారం రామ్‌రెడ్డి పల్లి గ్రామంలో పర్యటించిన వారు దళితుల, రైతుల, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనెంబర్ 137లో దాదాపు 150 ఎకరాలకు సంబంధించిన రైతులకు బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో వ్యవసాయ పంటల పనులు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో గ్రామ సమీపంలోనికి మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని చెరువు బ్యాక్ వాటర్ రావడం వలన మనిషి లోతు నీళ్లతో నానుకుంటా వ్యవసాయానికి పోవాల్సివస్తుందన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చీర్ల కృష్ణయ్య, స్వామి, కొమ్ము పరశురాములు, ఆంజనేయులు, కర్నే కుర్మయ్య, ఈశ్వరయ్య కొమ్ము చంద్రయ్య, కొమ్ము సుక్కయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణించేదెలా..?

- అద్వానంగా మారిన రోడ్డు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనాదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు





నవతెలంగాణ-ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని తాడూరు నుంచి ఉప్పునుంతల మండల కేంద్రానికి వెళ్లే పంచాయతీ రాజ్ రోడ్డు 6 కిలోమీటర్ల మేర కంకర తేలి, గుంతలు పడి ఆధ్వానంగా మారాయి. కొన్ని ఏండ్ల క్రితం బీటీ రోడ్లు నిర్మించారు. అప్పటి నుంచి నేటి వరకూ రోడ్ల మరమ్మతులు చేపట్టలేదు. దీంతో ఆ రోడ్లపై కంకర తేలి, దుమ్ము లేవడంతో మట్టి రోడ్డును తలపిస్తున్నాయి. వానా కాలంలో అయితే చినుకు పడిందంటే చిత్తడి చిత్తడిగా మారుతాయి. ఆ రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో ప్రయాణించేందుకు వాహనదారులు జంకుతున్నారు. ఆ రోడ్ల గుండా ఎదురెదురుగా వాహనాలు వస్తే, వెళ్లే దారి లేక అదుపుతప్పి తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఈ రోడ్డు నుంచి ప్రయాణించే అనేక వాహనాలు అదుపుతప్పి ప్రయాణికులు గాయపడిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఈ రోడ్డు మార్గం నుంచి మండల కేంద్రానికి చెన్నారం, రాయిచెడు, పెనిమెళ్ళ, సూర్య తండా, సీబీ తాండ, పిరాట్వానిపల్లి, అయ్యవారిపల్లి, పూరియ తండా, ఈరట్వానిపల్లి, గువ్వలోనిపల్లి, లతీపూర్ గ్రామాల నుంచి ఈ రహదారిపై అనేక వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఈ రోడ్డు గుండా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయం పై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.1.26 లక్షల నిధులు మంజూరు..

తాడూరు గ్రామం నుంచి ఉప్పునుంతల గ్రామం వరకూ రోడ్డుపై గుంతలు పడి ఇబ్బంది. మారిందని తమ దృష్టికి వచ్చింది. గత నెల మార్చ్ నాలుగో వారంలో మరమ్మతుల కోసం (ఎస్‌టీఎంసీ) స్టాండర్డైజ్ టెస్ట్ మెథడ్స్ కమిటీ నుంచి రూ.1.26 లక్షలు మంజూరయ్యాయి. టెండర్ వేసిన తర్వాత, త్వరగా కాంట్రాక్టులకు అప్పగిస్తాం. త్వరగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాము.

– పంచాయతీరాజ్ ఏఈ, మహేష్, ఉప్పునుంతల.

రాకపోకలకు ఇబ్బందిగా ఉంది..



ఉప్పునుంతల-తాడూరు రోడ్డు అధ్వానంగా ఉంది. దీంతో ఉప్పునుంతల మండల కేంద్రానికి వెళ్లాలంటే రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఏండ్ల నుంచి మరమ్మతులు చేపట్ట లేదు. ఫలితంగా బీటీ అంతా ఎగిరిపోయి కంకర తేలింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నరు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి, నూతనంగా రోడ్లు నిర్మించాలి.

– చింతల రమేష్, రాయిచేడ్ గ్రామం.

రోడ్డు బాగు చేయండి..



రాయిచేడ్ గ్రామ ప్రజలు అధికారులు, నాయకులను పలుమార్లు వేడుకున్నాం. గ్రామానికి వెళ్లే రోడ్డు కంకర తేలడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్పందించి రోడ్డు నిర్మించాలిఅని కోరుతున్నాం.

– మొగిలి అంజి, రాయిచేడ్ గ్రామం.

శిరసనగండ్ల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- వైభవంగా సీతారాముల కళ్యాణం





నవతెలంగాణ-చారకొండ

శిరసనగండ్ల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలోనే రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శిరసనగండ్ల ఆలయంలో ఆదివారం సీతారామచంద్ర స్వామివారి కళ్యాణం మధ్యాహ్నం 12గంటలకు అలయ పూజారి లక్ష్మణ్ శర్మ, ఆలయ చైర్మన్ రామ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.సీతారాముల కళ్యాణ మహోత్సవానికి నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ఆవరణం జనసంద్రహంతో మునిగిపోయింది. కళ్యాణానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న శిరసనగండ్ల ఆలయ అభివృద్ధికి తక్షణమే రూ.2కోట్లు మంజూరు చేసే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గం వాసి కాబట్టి, మీ అందరి కోరిక మేరకు ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి రూ.50 కోట్లు నిధులు కేటాయించే విధంగా వారితో సంప్రదింపులు చేసి ఒప్పించే ప్రయత్నం చేస్తానన్నారు. డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ అభివృద్ధి ఏ విధంగా చేయాలో ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తే నాతోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆలయ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా దేవాలయాలు అభివృద్ధి చెందాయి. మన శిరసనగండ్ల దేవాలయం కూడా అభివృద్ధి చెందాలి. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశీస్సులతో ఈ శిరసనగండ్ల ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై శంషుద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, మాజీ జెడ్పి చైర్మన్ బాలాజ్ సింగ్, చారకొండ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బలరాం గౌడ్, చారకొండ మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్, జేసీబీ వెంకటయ్య, రామ భక్తులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో పరిసర గ్రామాలలో ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. శనివారం రాత్రి ఎదుర్కోలు నిర్వహించారు. ఆదివారం ఉదయం రాకొండ గ్రామంలోని రామకొండ గుట్టపైన, మండలంలోని వివిధ గ్రామాలలో మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, మాజీ మాజీ సర్పంచులు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : బిజినపల్లి మండలంలోని లట్టుపల్లి జగినతాండలోని రామాలయంలో, గంగారంలోని పురాతన సీతారాముల ఆలయంలో, పాలెంలోని రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మానునాయక్, అంజలి దంపతులు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు సుహాసన్ రెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి దంపతులు, హరీశ్వర్ రెడ్డి దంపతులు, వీరేష్ దంపతులు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతియేటా ఆయా గ్రామాల్లోని సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన నిర్వహించే సీతారాముల కళ్యాణానికి ఎక్కడ ఉన్న గ్రామస్తులు పోటీపడి మొక్కులు చెల్లించుకుంటారు. కళ్యాణానికి తరలివచ్చిన భక్తులకు గంగారంలో కూచుకుళ్ల సుహాసన్ రెడ్డి, లట్టుపల్లి తాండలో మానునాయక్, అంజలి దంపతులు అన్నదానం చేపట్టారు. కళ్యాణోత్సవంలో భాగంగా ముందుగా సీతారాముల ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు కట్టించి, కన్యాదానం, జీల్లకర్ర బెల్లం, మాంగళ్యధారణ, ముత్యాల తలంబ్రాలు, వడి బియ్యం ఘటాలతో కళ్యాణాని అద్యంతం కమనీయంగా చేపట్టారు. మండలంలోని పాలెం, నంది వడ్డెమాన్, గుడ్లనర్వ, వట్టెం, మంగనూర్, బిజినేపల్లి గ్రామాల్లోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేపట్టారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : పెంట్లవెల్లి మండలంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంచాలకట్ట గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణాన్ని భక్తులు, గ్రామస్తులు కనులారా తిలకించారు. అనంతరం అన్నదానం నిర్వహించి, స్వామి వారి శోభయాత్రను ప్రారంభించారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చంద్రకల్, మరికల్, నక్కలపల్లి, పెద్దకొత్తపల్లి, పెద్దకారపాముల తదితర గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా మండల ప్రజలు, మహిళలు, భక్తులు, నాయకులు పాల్గొని సీతారామ కళ్యాణోత్సవాన్ని వైభవంగా వేదమంత్రాలతో నిర్వహించారు. మరికల్, నక్కలపల్లి, వెన్నచర్ల గ్రామాలలో జరిగిన సీతారామ కళ్యాణోత్సవంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గ్రామ పెద్దలు, యువకులు, మాజీ ఎంపీపీ, సర్పంచులు వి.సత్యం, పగడాల చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులను శాలువాతో సన్మానించారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో మాజీ ఎంపీపీ పాల్గొని అన్నదానం చేశారు.

వంగూరు : మండల కేంద్రంలో గెల్వలాంబ మాత దేవాలయంలో కనుల పండుగ రాములోరి కళ్యాణం నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ చైర్మన్ నాకినమోని శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందన్నారు. ఎంతో మంది భక్తులు ముందుకు వచ్చి ఈ కళ్యాణాన్ని విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 500 మందికి అన్నదానం నిర్వహించారు.











ఘనంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్


బిజినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు పులేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ల అధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశాడని కొనియాడారు. రాబోయ్యే రోజుల్లో కందనూలు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు తిరుపతి రెడ్డి, చీర్లం బాలస్వామి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అలాగే హైదరాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు ముడావత్ రామ నాయక్, ముడావత్ వంశీ నాయక్, మాజీ సర్పంచ్ లింవ్యానాయక్ గిరిజన యువకులతో కలిసి ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.


మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి తాడూరు గ్రామ యువకులు హైదరాబాద్ తన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొల్లా రమేష్, బాబుజి, రాజు, భీమయ్య, శేఖర్, పరశురాములు, సైదుల్, గణేష్, సుదర్శన్, దాసు తదితరులు పుష్పగుచ్చమిచ్చి సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

తిమ్మాజిపేట : నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఆయన స్వగృహంలో బొక్కేలు పూలమాలలు శాలువాళ్ళతో ఘనంగా సన్మానించి కేకును కట్ చేశారు.



అనంతరం తిమ్మాజిపేట మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన జన్మదిన కేకును కట్ చేసి టపాసులను పేల్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి వైసీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణు గోపాల్ గౌడ్ నాయకులు జైపాల్ రెడ్డి, హుస్సేని, తారాసింగ్, రజాక్, కొత్త వెంకటేష్, గాలిరాజు, కిల్లేమాలయ్య ప్రశాంత్, మరేపల్లి పరశురాములు, శేఖర్ రెడ్డి, సందీప్ గౌడ్, ఇబ్రహీం తిరుపతయ్య గౌడ్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.





పూలే విగ్రహావిష్కరణకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండల కేంద్రంలో ఈనెల 9న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో భాగంగా చేపట్టిన పూలే విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ను దళిత, బీసీ సంఘాల నాయకులు ఆహ్వానించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి పూలే విగ్రహావిష్కరణకు ఆహ్వానించి పుష్పగుచ్చం, శాలువాతో ఘనంగా సన్మానించినట్లు బీసీ సంఘం నాయకుడు గంగనమోని కిరణ్, దళిత బహుజన సంఘాల నాయకుడు మంగి విజయ్, విగ్రహ ఆవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ తెలిపారు. సామాజిక ఉద్ధరణకు జీవితాని త్యాగం చేసిన మహనీయుడి విగ్రహావిష్కరణకు హాజరవుతానని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, సిద్దుల శివ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఆదివారం యువక మండలి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో దాత రాందేవ్ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వివిధ పనులకు కోసం వచ్చే ప్రజలకు దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మాజీ యువక మండలి అధ్యక్షులు జె మల్లయ్య, ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, రవి కిరణ్, కార్యవర్గ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, నర్సం గౌడ్, భాస్కర్ రెడ్డి, వీర బసంత్ శెట్టి, లంబడి తిరుపతయ్య, మల్లికార్జున్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

శ్రీరామ నవమి సందర్భంగా ఊట్కూర్ మండలంలోని ఆమీన్‌పూర్ గ్రామంలో ఆదివారం ప్రీమియర్ లీగ్ సీజన్1 క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక గ్రామపెద్దలు మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. స్వర్గీయ ఎన్. నారాయణ రెడ్డి , పీఏసీఎస్ మాజీ చైర్మన్ జ్ఞాపకార్థం ఈ క్రికెట్‌లో గెలుపొందిన మొదటి బహుమతిగా రూ. 22.222లను స్వర్గీయ నారాయణ రెడ్డి కుమారులు శివారెడ్డి, సుధాకర్ రెడ్డి , రామ్ రెడ్డి, రెండో బహుమతిగా స్వర్గీయ ఎస్ హన్మిరెడ్డి జ్ఞాపకార్థం రూ.11.111లను కుమారుడు కాశిరెడ్డి ,రవీందర్ రెడ్డి అందజేస్తునట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు శేఖర్ రెడ్డి , ఎమ్మెల్సీ రవీందర్ రెడ్డి , భీమిరెడ్డి, రాజు , ఆంజనేయులు , మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలం భూత్పూర్ గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 35మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి భూత్పూర్ గ్రామానికి చేరుకున్న వారికి ఆదివారం ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య గౌడ్, కురుమన్న గౌడ్ , భీమ్ సేన్‌రావు, రఘుపతి రెడ్డి, వాకిటి నాగప్ప, బొంబాయి,నరసింహ ,బద్దలయ్య శ్రీహరన్న సేవాసమితి సభ్యులు ఏ. రవి కుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రామ్ రెడ్డి లయన్స్ ఆస్పత్రి సిబ్బంది సత్యంగౌడ్, ఖాజార్దీన్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

రేపు నిరసన



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర కమిటీ పిలుపు మేరకు.. దేశవ్యాప్తంగా ఏప్రిల్ 8న నిరసన దినం జరపాలని పిలుపులో భాగంగా ఆ పార్టీ నాయకులు ఆదివారం ఊట్కూర్ మండలంలోని బిజ్వార్‌లోని మెయిన్ బజార్‌లో నిరసనలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు జీ. వెంకట్ రెడ్డి, సిద్దు మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారాన్ని చేపట్టిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. మన దేశ కార్మిక వర్గం మంచి భద్రత కోసం మంచి వేతనాల కోసం ఉద్యమిస్తుంటే మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం గిట్టుబాటు ధరల హామీ, రుణ రద్దు డిమాండ్లతో పోరాడు తున్నారన్నారు. సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాల కోసం వ్యవసాయ కార్మికులు భూమిలేని పేద రైతులు భూమికోసం పోరాటం కొనసాగిస్తున్నారన్నారు. విద్య , ఉపాధి , సామాజిక న్యాయం కోసం యువత సురక్షితమైన ఉపాధి కోసం , విద్యార్థులు సార్వత్రిక ఉచిత లౌకిక శాస్త్రీయ విద్య కోసం, మహిళల భద్రత కోసం సమానత్వం కోసం ప్రతిష్ట కోసం ఆందోళనలు నిర్వహిస్తా ఉన్నారన్నారు . మైనార్టీ ముస్లింలు జీవనం భద్రతకై జీవనోపాధి కోసం పోరాడుతున్నారన్నారు. ప్రజల మధ్య వైశాల్యాలను రెచ్చగొట్టి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు.సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూ ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. ప్రజల కనీస, తక్షణ సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. 23 పంటల వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర ప్రకటిం చలేదని, ముఖ్యంగా కార్మిక రైతాంగం ప్రజల పట్ల నిరంకుశంగా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్నదన్నారు.ఇట్టి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రజలు కార్పొరేట్ సంబంధాలను వేరు చేయటానికి ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 8న జరిగే నిరసనలో ప్రజలు, కార్మికులు , యువకులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ మండల కార్యదర్శి కే మల్లేష్ , గ్రామ నాయకులు జీ. గోవర్ధన్ రెడ్డి , టీ కథలప్ప , అంజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలు : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం ఎస్పీ యోగేష్ గౌతమ్ నారాయణపేట పట్టణంలోని పళ్ల హనుమాన్ దేవాలయంలో హిందూ మతపెద్దలు, యువకులతో కలిసి ఆంజనేయ స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శమని సమాజంలో మంచిని స్వీకరిద్దామని మంచిని పంచుదామని, శ్రీరామచంద్రుడి దివ్య ఆశీస్సులతో అంత సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, జిల్లాలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, వీహెచ్పి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బీ.రాంబాబు, భజరంగదళ్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సమావేశాలను..
జయప్రదం చేయండి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి,
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్

నవ తెలంగాణ - మరికల్

ఈ నెల 26, 27 తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత రాష్ట్ర స్థాయి సమావేశాలను రెండు రోజులపాటు మరికల్ మండల కేంద్రంలో జరగనున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ తెలిపారు. ఆదివారం మరికల్ మండల కేంద్రంలో విస్తృత స్థాయి సమావేశాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎళ్ల తరబడి ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత టీ ఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములు దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తే.. ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పేదల భూములకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పట్టాలు ఇవ్వాలని అన్నారు. పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలని, రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘం సమరశీల పోరాటాలు నిర్వహి స్తున్నదని అన్నారు. అందులో భాగంగా సంఘం బలోపేతానికి గత కార్యక్రమాలను సమీక్షించుకోని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం కోసం ఈనెల 26, 27 తేదీలలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలను మరికల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలను వ్యవసాయ కూలీలు, కార్మికులు ప్రజాస్వామికవాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్తృత సమావేశాల గౌరవ అధ్యక్షులు వెంకట్రాములు (రిటర్డ్ ప్రధానోపాధ్యాయులు), అధ్యక్షులు రాచాల భీంరాజ్, బసాయపల్లి మల్లయ్య, గోవర్ధన్, సుదర్శన్, రాజమల్లేష్, బైసన్ రఘు, బొంబాయి గోపాల్, లక్ష్మయ్య, ఖాజా, నజీర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



నవతెలంగాణ - మరికల్

శ్రీరామనవమి సందర్భంగా మరికల్ మండలంలోని తీలేరు గ్రామంలో బ్రాహ్మణ పండితులు వెంకటేశ్వరశర్మ, నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి దంపతులచే, సీతారాముల కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు, సమర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ సీతారాముల కళ్యాణోత్సవం 19వ సంవత్సరం తీలేరు గ్రామంలో అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తీలేర్ గ్రామ మాజీ సర్పంచ్ రేవతమ్మ, మాజీ ఉప సర్పంచ్ భద్రప్ప,మాజీ ఎంపీటీసీ, గ్రామ ప్రజలు మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గృహం నుంచి ఎమ్మెల్యే చిట్టెంపర్ణికా రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం మాధవరం రోడ్డు సమీపంలోని ఆంజనేయ స్వామివారికి నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెంపర్ణికారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల అధ్యక్షులు బీ వీరన్న, సీనియర్ మహిళ నాయ కురాలు వినీతమ్మ, గొల్ల కృష్ణయ్య, పి రామకృష్ణ, సత్తన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీవాసులు మహిళలు పాల్గొ న్నారు. హనుమాన్ వాడ, ఆంజనేయ స్వామి, ఆవరణ యందు అంగరంగ వైభ వంగా సీతా రాముల కల్యాణోత్సవం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహి ంచారు. అన్నదానం చేశారు.



నవతెలంగాణ - నారాయణపేట

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. కోయిలకొండ మండలం కోత్లాబాద్ గ్రామంలో, అప్పిరెడ్డి పల్లి గ్రామంలోని శ్రీ నిర్మలానంద గవినోళ్ల రాంరెడ్డి రాజ యోగి అచల గురు ఆశ్రమం, సీతా రాముల దేవాలయంలో, అప్పిరెడ్డి పల్లి దేవుని గుట్ట దేవాలయ ప్రాంగణంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, వెంకటరావు, నాగురావు, శ్రీనివాస్, ఆయా దేవాలయాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మా భూమి రతయాత్రను జయప్రదం చేయండి : డీఎస్పీ



నవతెలంగాణ - మక్తల్

నారాయణపేట జిల్లా ధర్మ సమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మక్తల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర ను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి రోజు పదివేల కార్లతో అదిలాబాదులో జరగబోయే సభకు నారాయణపేట జిల్లా నుంచి ఎస్సీ, ఎస్టీ బీసీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు గువ్వల శివరాజ్ మహారాజ్ , పోర్ల డేవిడ్, ఈశ్వర్ మహారాజ్, వీరేష్ బలిజ, నరేష్ ముదిరాజ్, అశోక్ మహారాజ్ జి .అంజి, వేణు మహారాజ్, శేఖర్ మహారాజ్, జి అరుణ్ మహారాజ్, సురేష్,రమేష్, సుధాకర్,వెంకటేష్, శ్రీనివాస్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి రథోత్సవం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో రాములోరి రథోత్సవాన్ని ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని కల్యాణ మహోత్సవం, పట్టాభిషేకం రామాలయంలో అర్చకులు నరసింహ చారి జోషి, రవికుమార్ జోషి, నాగరాజ్ చారి జోషి, వేణుగోపాలచారి జోషి లచే ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణోత్సవం అనంతరం ఆయా ఆలయ కమిటీల దాతలు,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, పానకం పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కల్యాణ వేడుకల అనంతరం సాయంత్రం సమయంలో సీతా సమేత స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక పూలతో అలంకరించిన రథోత్సవం పై శ్రీ పడమటి అంజన్న స్వామి దేవాలయం నుంచి స్వామి వివేకానంద చౌరస్తా వరకు తిరిగి అటు నుంచి అంజన స్వామి ఆలయం వరకు రథోత్సవాన్ని భక్తులు మేళ తాళాల నడుమ భక్తిశ్రద్ధలతో లాగి తమ మొక్కులను తీర్చుకున్నారు.రాములోరి రథోత్సవాన్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు వందలాదిగా తరలివచ్చారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుధాకర్ రెడ్డి,నేడుగాం రాఘవేందర్, అశోక్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,దారోల్ల కృష్ణయ్య,మహేష్ గౌడ్ తోపాటు మాజీ సర్పంచ్ శివలింగమ్మ అరుణ,లక్ష్మి,భూపాల్ రెడ్డి, హెచ్ నరసింహ పోలీస్ హన్మి రెడ్డి, ఎస్.తిరుపతి, హెచ్ నరసింహ,రాజా గౌడ్,బాబా,రమేష్ గుంతలి కురుమప్ప,పత్తి ఆంజనేయులు, తిరుమలేష్, కొండారెడ్డి నరసింహారెడ్డి,జి. శేఖర్, నాగిరెడ్డి, గోవింద్ రెడ్డి, సంజీవ, వాకిటి శివ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీలో ఎంపికైన వారికి ఘన సన్మానం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన పలువురు యువకులు ఇండియన్ ఆర్మీ, నేవీ, టెరి టోరియల్ లకు ఎంపికైన టీ.ఆనంద్, బీ.రవి కుమార్, వివేక్, ఊసప్ప, అనిల్ కుమార్, టీ. శ్రీకాంత్, చింటూ నాయక్, శ్రీకాంత్, కుమార్ గౌడ్, ఉషనప్ప, శివ, సిద్దు, యోగేష్, పవన్ కుమార్, రఘువర్ధన్ లు ఎంపికయ్యారు. ఈ విషయం తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలోని శాసన్ పల్లి రోడ్డులో నిర్మాణంలో ఉన్న కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కే.రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత వాసిగా ఈ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీస్ పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, రాజ్ కుమార్, ఎం.సంతోష్, అశోక్, వెంకటరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - దామరగిద్ద

ఇటీవల వెలువడిన ఆర్మీ ఫలితల్లో ఉద్యోగాలు సాధించిన యువతను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీ వై ఎఫ్ ఐ)ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, డీ వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాములు, సీఐటీయూ మండల కార్యదర్శి జోషి , నాయకులు మెహన్, లాలప్ప, అంజప్ప, మహేష్, ఆర్మీ కోచ్ మహేష్, కృష్ణ గౌడ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చలో వరంగల్

- ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- లక్షలాదిగా తరలి వెళ్దాం..
- 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం



నవ తెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణ కేంద్రం లో కొల్లాపూర్ మండల,పట్టణ ముఖ్య నాయకులతో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో సభ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం హాజరై కార్యకర్త లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 న జరిగే సభ కు కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని కోరారు. కొల్లాపూర్ మండలం పట్టణ కేంద్రం నుండి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల కమిషన్ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఆత్మకూరు

నూతనంగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కొత్తకోట సీతా దయాకర్రెడ్డిని ఆదివారం మక్తల్ శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి ,మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరమేష్, తులసిరాజు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
సోమవారం | ఏప్రిల్ 07, 2025 | www.navatelangana.com



రథోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కే.టీదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు గ్రామంలో సద్గురు తిక్క ఈరప్ప స్వామి వారి మఠం జాతర సందర్భంగా నిర్వహించిన రథోత్సవానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి , జాతర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో సంస్కృతి సాంప్రదా యాలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం జాతరలు, దేవరలు ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి జరుపుకునే పండగలని అన్నారు. సద్గురు తిక్క ఈరప్ప స్వామి వారి ఆశీస్సులతో ఈ సంవత్సరం రైతులకు, అన్ని ప్రజలకు అన్ని రకాల వ్యాపారాలు దినదిన గద్వాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలని. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ముం దుగా ఎమ్మెల్యేను నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం భగవంతు ఇంటివద్ద ఏర్పాటు చేసిన తేనెటీవిం దులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మా ర్కెట్ యా ర్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్ , మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ఉరుకుందు, సత్యం రెడ్డి , చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, రాజేష్, వెంకన్న గౌడ్, యుగంధర్ గౌడ్, భగవంతు జింగిలప్ప, ఆంజ నేయులు, అమరేష్, శేఖర్ రెడ్డి, సత్యనారాయణ గోపి, నర్సింహులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి కల్యాణం





నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సీతారామ కల్యాణోత్సవంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులకు నిర్వాహకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి అనంతరం సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాల సిరిసంపదలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, పటేల్ శ్రీనివాసులు, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, ఓబులోనిపల్లి పరుశరాముడు, పాతపాలెం ఆనంద్ గౌడ్, ధరూర్ రవి, అయ్యప్ప, జమ్మన్న, నర్సింహులు, సవారన్న, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి మండలం పాగుంటలో..

కేటీదొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల కల్యాణోత్సవంను ఘనంగా నిర్వహి ంచారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. అంతకు ముందు ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డికి గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అతిథులను సన్మా నించారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దేవస్థానం కమిటీకి, సహకరించిన గ్రామపెద్దలకు, యువకులకు, గ్రామస్థులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ధరూర్ మండలంలోని మార్లబీడు సీతారాముల కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడును కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బాసు హనుమంతు నాయుడు, ఎస్.రాము నాయుడు,ఆలూర్ వెంకట్రాములు, తిమ్మారెడ్డి, రాజు నాయుడు,రాయపురం వీరేష్,బి మునిరెడ్డి ,జి రామ్ రెడ్డి,తిరుమలేష్ నాయుడు,తుమ్మల చెరువు నర్సింహులు,బుడ్డన్న, జయన్న, హనుమంతు,మునిమౌర్య,ఆలూర్ శివయ్య,శ్రీను నర్సింహులు,మద్దిలేటి, నల్లగట్టు రాముడు, రాజు, కామేష్, నాయకులు,కార్యకర్తలు, యూత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని తాటికుంట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డితో పాటు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కమిటీకి, సహకరించిన గ్రామపెద్దలకు, యువకులకు, గ్రామస్థులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు.

నవతెలంగాణ - గట్టు

మండలం ఆలూరు, తుమ్మల చెరువు, గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా బాసు హనుమంతు నాయుడును కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాము నాయుడు, ఆలూర్ వెంకట్రాములు, తిమ్మారెడ్డి,రాజు నాయుడు, రాయపురం వీరేష్, బీ. మునిరెడ్డి , జీ. రాంరెడ్డి ,తిరుమలేష్ నాయుడు, తుమ్మల చెరువు నర్సింహులు, బుడ్డన్న, జయన్న, హనుమంతు, ముని మౌర్య, ఆలూర్ శివయ్య, శ్రీనునర్సింహులు, మద్దిలేటి, నల్లగట్టురాముడు, రాజు, కామేష్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

నవతెలంగాణ - ఇటిక్యాల



జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వ ర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివుడు, మాజీ ఎంపీటీసీ నాగేష్, సాయిబాబా, ఎమ్మార్పీఎస్ నాయకులు సత్యం , రాముడు , లక్ష్మణ్, టీ ఆర్‌ఎస్ నాయ కులు ,గ్రామపెద్దలు అంబేద్కర్ యూత్ సభ్యులు,తిమ్మాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తప్పని..తిప్పలు

- బస్టాండ్ లేకా.. ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టించుకునే వారు కరువు
- మండలకేంద్రానికి వందలాది మంది ప్రయాణికుల రాకపోకలు
- బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, విద్యార్థుల వేడుకోలు



నవతెలంగాణ - గట్టు

గట్టు మండలకేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ప్రత్యేక రాష్ట్రాలు ప్రత్యేక జిల్లాలు ప్రత్యేక మండలాలు ఏర్పడినప్పటికీ గట్టు మండలంకు మాత్రం బస్టాండు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరం. గట్టు మండలానికి 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలకేంద్రానికి వివిధ గ్రామాల నుంచి రోజు వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. గట్టు మండలకేంద్రానికి వచ్చిన ప్రయాణికులకు నిరీక్షిం చేందుకు బస్టాండ్ లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపు రించింది. వర్షం వస్తే , ఎండా కాలంలో ఎండవేడిమికి ఎక్కడ నిల బ డాలో తెలి యని పరిస్థితి.

మండ లకేంద్రానికి వివిధ పనుల నిమిత్తం ఆయా గ్రామాల నుంచి బ్యాంక్ పనులు, పోలీస్ స్టేషన్, విద్యుత్ సబ్‌స్టేషన్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, తహసీల్దార్, ఎంపీడీవో కార్యా లయాలు, ఉపాధి హామీ కార్యాలయం గ్రామ సమైక్య కార్యా లానికి జూనియర్ కాలేజీ, జిల్లా పరిషత్ పాఠశాలలకు రాకపోకలు కొనసా గిస్తుంటారు. గట్టు మండలకేంద్రంకు తదితర గ్రామాల నుంచి ప్రైవేటు వాహ నాలు ఆటోలు, జీపులలో ప్రయా ణిస్తుంటారు.బస్సుల కోసం ఎదురు చూడ వలసిన పరిస్థితి. ఈ విషయమై ఎవరికి చెప్పాలో అర్థం కాని పరి స్థితి నెలకొందని ప్రయాణికులు , విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ప్రజాప్రతినిధులు ,అధికారులకు పలు మార్లు విన్నవించిన ప్రయో జనం లేదని స్థానికులు, ప్రయా ణికులు వాపోతున్నారు. వానకు తడుస్తూ.. ఎండ కు ఎండుతూ..నిరీక్షించాల్సి దుస్థితి. ఎక్కడ నిలబడలో తెలియక బస్టాండ్ సమీపంలో ఉన్న కిరాణం షాపులు, టీ స్టాల్ , హోటళ్ల వద్ద నిరీక్షి ంచాల్సిన పరిస్థితి దాపు రించి ందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. గట్టు మండ లకేంద్రంలో బస్టాండ్‌లో ఏర్పాటు చేయాలని ప్రయా ణి కులు కోరుతున్నారు. ప్రయాణికుల ఇబ్బం దులను గుర్తించి అధికారులు , ప్రజాప్రతినిధులు గట్టు మండకేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గంటల తరబడి నిరీక్షిస్తున్నాం..

మండలకేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చి ఆటోలు, బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. బస్టాండ్ లేకా ఎక్కడ నిలబడాలో తెలియక హోటళ్లు, కిరాణ దుకాణాల వద్ద నిరీక్షించాల్సి వస్తుంది. అధికారులు స్పందించి బస్టాండ్ ఏర్పాటు చేయాలి.

\- వెంకటేష్ ,మాచర్ల , ప్రయాణికుడు.



బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలి..

మండల కేంద్రంలో బస్టాండు లేక తీవ్ర ఇబ్బంబులు పడుతున్నాం. వివిధ గ్రామాల నుంచి మహిళలు వివిధ పనుల నిమిత్తం మండలకేంద్రానికి రాకపోకలు కొనసాగిస్తుంటారు. బస్టాండు లేక మహిళలు, విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలి.

\- ఏ నర్మదా, ఐద్వా జిల్లా కార్యదర్శి.



రణదివే ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ

నవతెలంగాణ - జోగులంబ గద్వాల



కార్మిక వర్గ ఐక్యత కోసం నిరంతరం కృషిచేసి కార్మిక హక్కుల కోసం పోరాడిన బీటీ రణదివే ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం బీటీ రణదివే 35 వ వర్ధంతి సందర్భంగా గద్వాల మండలం సంగాల , మదనపల్లి గ్రామాలలో ఆయన చిత్రపటానికి పూల మాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలచంద్ర త్రయాంబిక రణదీవే 1970లో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షునిగా పనిచేసి దేశంలో కార్మిక వర్గ పోరాటాలను విస్తరించారని అన్నారు. నిరంతర అధ్యయన శీలిగా ఉంటూ కేంద్ర పాలకులు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యతపరిచి నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాడారన్నారు జౌళి, అఖిల భారత కార్మికుల రైల్వే సమ్మె వంటి అనేక సందర్భాలలో పాలకులు కార్మిక వర్గ పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉంచి సమ్మెలను జయప్రదం చేసి కార్మిక వర్గ హక్కులను కాపాడారని ఆయన సేవలను కొనియాడారు. జౌళి కార్మికుల సమ్మె సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ మద్దతు తెలిపి ప్రత్యక్షంగా పాల్గొని బీటీ రణదివే పోరాటానికి అండగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నిరంతరం సమాజాన్ని కార్మిక వర్గాన్ని అధ్యయనం చేస్తూ కార్మిక వర్గానికి రాజకీయ విషయాలు బోధించేవారని అన్నారు. బీటీ రణదివే 1979లో శ్రామిక మహిళా మొట్టమొదటి సమావేశం చెన్నైలో జరిపి మహిళా హక్కుల కోసం నినదించారని అన్నారు. బీటీ రణదివే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి కార్మిక వర్గానికి వ్యతిరేక చట్టాల సవరణకు మహిళా కార్మికులకు అండగా పోరా డాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు తిమ్మప్ప, భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు సితారాం , గ్రామ పంచాయతీ కార్మికులు దేవన్న , శరబన్న, భవన నిర్మాణ కార్మికులు సత్యన్న , వేణు , కూలీలు వెంక టన్న , రంగస్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

బీటీ రణదివే ఆశయాలను కొనసాగిద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ్మ అన్నారు. ఆదివారం సీఐటీయూ పిలుపు మేరకు.. ఆదివారం బీటీ రణదివే 35 వ వర్ధంతి సందర్భంగా గట్టు మండలంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలచంద్ర త్రయాంబిక రణదీవే 1970లో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షునిగా పనిచేసి దేశంలో కార్మిక వర్గ పోరాటాలను విస్తరించారని అన్నారు. నిరంతర అధ్యయన శీలిగా ఉంటూ కేంద్ర పాలకులు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యతపరిచి నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాడారన్నారు జౌళి, అఖిల భారత కార్మికుల రైల్వే సమ్మె వంటి అనేక సందర్భాలలో పాలకులు కార్మిక వర్గ పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉంచి సమ్మెలను జయప్రదం చేసి కార్మిక వర్గ హక్కులను కాపాడారని కొనియాడారు. జౌళి కార్మికుల సమ్మె సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ మద్దతు తెలిపి ప్రత్యక్షంగా పాల్గొని బీటీ రణదివే పోరాటానికి అండగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు . అనారోగ్యాన్ని సైతం లెక్కచే య కుండా నిరంతరం సమాజాన్ని కార్మిక వర్గాన్ని అధ్య యనం చేస్తూ కార్మిక వర్గానికి రాజకీయ విషయాలు బోధించేవారని అన్నారు. బీటీ రణదివే 1979లో శ్రామిక మహిళ మొట్ట మొదటి సమావేశం చెన్నైలో జరిపి మహిళా హక్కుల కోసం కూడా నినదించారని అన్నారు. బీటీ రణదివే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా కార్మిక వ్యతిరేక చట్టాల సవరణకు శ్రామిక మహిళా కార్మికులకు అండగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వామి బలరాముడు , వెంకటేశు,జయన్న,తిమ్మప్ప , శాంతప్ప పాల్గొన్నారు.



బాబుజగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీజీవన్‌రామ్ జయంతిని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. నర్సింహులు మాట్లాడుతూ మార్చి 29 నాటి నుంచి అంతర్జాతీయ భూమిలేని వ్యవసాయ కూలీల పోరాటం దినంను పురస్క రిం చుకొని ప్రభుత్వ భూములను భూమిలేని వ్యవసాయ కూలీలకు భూమిని పంపిణీ చేయాలనే నినాదంతో ఈ నెల13 వరకు తెలంగాణ వ్యవసాయ వృత్తి దారుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రతిరోజు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వినతి పత్రాలు, భూమిలేని కూలీల నుంచి దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు , ఎం. రంగనాథ్, రామం గౌడు, చెన్నయ్య , భాస్కర్, ముక్కరయ్య , రాజు , మారెప్ప , నరసిం హులు, బుడ్డన్న , నాగేశ్ , పంపాన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - రాజోలి

బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పి ంచారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు భారతదేశపు మొట్టమొదటి ప్రధానిగా ఎన్నిక య్యారన్నారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన ఎంతో శ్రమిం చారన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలి గ్రామ ఉపసర్పంచ్ గోపాల్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దస్తగిరి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ , సీఐటీయూ నాయకులు లక్ష్మన్న, రాజు, కేవీపీఎస్ నాయకులు శీలన్న , రవి పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

\- కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై. శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్వారంలో ఈ నెల 14 తేదీన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం వైవీఆర్ గ్రౌండ్‌లో ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా ఆదివారం బిజ్వారం యంగ్ ఫైటర్ , చెన్నుగోనిపల్లి మధ్య జరు గుతున్న పోటీని క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రీడలను వై శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యతో పాటు క్రీడ రంగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలకు పూర్వవైభవం తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామంలో విద్యా ర్థులు,యువకులు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యతను పెంపొ ందించు కోవా లన్నారు. క్రీడలు ఆడడం వల్ల ఆరోగ్యం, ఏకాగ్రత, శరీర దృఢ త్వంతో పాటు మానసికోల్లాసం కలుగుతాయన్నారు. క్రీడల్లో జాతీయస్థాయి వరకు ప్రతిభను ప్రదర్శించి తల్లి దండ్రులు, గ్రామానికి పేరు తీసు కురావాలని సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమేనని, ఓడి పోయిన జట్లు నిరుత్సాహం పడకూడదని, గెలిచిన వారు గర్వపడకూడదని అన్నారు.

విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ - పెబ్బేరు

ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో 99 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన వైశాఖపూర్ ప్రగతి విద్యాలయం విద్యార్థి ఆకాష్ ను ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విధంగా తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే తర్ఫీదునిస్తూ ఉన్నత చదువులు చదివిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చొరవతో బోరు మోటారు ప్రారంభం

నవతెలంగాణ - నవాబ్‌పేట

నవాబుపేట మండల పరిధిలోని రాంసింగ్ తండా గ్రామ పంచాయతీ కుమ్మరిగడ్డతండాలో ప్రజల సౌకర్యార్థం వేసవి విడిది దృష్టిలో ఉంచుకుని ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి బోరు వేయించారని రాంసింగ్ తండా నాయకులు అంబదాస్ నాయక్ అన్నారు. తమ తండాలకు అడిగిన వెంటనే స్పందించి బోరు వేయించిన ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.



రేషన్ బియ్యం పంపిణీ



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని ఇందువాసి గ్రామంలో ఆదివారం లబ్ధిదారులకు రేషన్ సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి, జిల్లా అధ్యక్షుడు టీ.రామాంజనేయులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట్రాములు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, గట్టు మండల అధ్యక్షుడు గూడూరు నాగప్పా , బీజేపీ నాయకులు బలిగేర నల్లారెడ్డి , తరుణ్, రమేష్, లడ్డు రాజు, డీలర్ సావిత్రి, ఓబీసీ మండల అధ్యక్షుడు మొద్దు సంజీవ నాయుడు, చాకలి నరసింహులు ,కురువ లింగన్న, సోంపురం రంగనాయుడు,మురికి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

నవాబు పేట మండల పరిధిలోని రాంసింగ్ తాండా గ్రామ పంచాయతీ కుమ్మరిగడ్డ తాండాలో ప్రజల సౌకర్యార్థం వేసవి విడిది దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని సంప్రదించారు.ఆయన వెంటనే స్పందించి బోరు వేయించారని రాంసింగ్ తాండా నాయకులు అంబదాస్ నాయక్ అన్నారు.తమ తాండాలకు అడిగిన వెంటనే స్పందించి బోరు వేయించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండా నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.



అడుగంటిన భూగర్భ జలాలు

- ఎండిన వరి పంట.
- పెట్టుబడి కూడా అందదేమోనని రైతన్న దిగులు



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేట.. వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు పండించే పంటలు చాలా చోట్ల ఎండిపోయి రైతులకు కన్నీళ్లు మిగులుస్తుంది వరి పంటకు పెట్టిన పెట్టుబడి కూడా అందేటట్లు లేదని తాము అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని కుటుంబ పోషణ భారం పడుతుంది అని రైతన్న దిగులు చెందుతున్నాడు ఆదివారం మండల పరిధిలోని ఎర్రవాడుక తండాకు చెందిన రైతులు లక్ష్మణ్ నాయక్ వెంకట్ నాయక్ శంకర్ నాయక్ లు ముగ్గురు అన్నదమ్ములు తమ ఆరు ఎకరాల పొలంలో నాటిన వరి పంట రోజురోజుకు ఎండిపోతుందని ఏమి చేయలేని పరిస్థితిలో ఎండిపోతున్న వరి పంటను ఏమి చేయలేక బర్రెలతో గొర్రెలతో మేపుతున్నాడు పంటకు పెట్టిన పెట్టుబడి కూడా అందేటట్లు లేదని తమ కుటుంబాలు ఆ పంట పైనే జీవనం అంతా ఆధారపడి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు ఎకరాల వరి పంట ఐదు ఎకరాల వరకు పూర్తిగా ఎండిపోయిందని ఎకరం మాత్రమే మిగిలిందని ఆ ఎకరం కూడా చేతికి వచ్చేటట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు తమ కుటుంబాలకు జీవనాధారం అంతా వరి పంటపై తాము పేదరికంలో చెందినవారమని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

పశు బల్ల ప్రదర్శన పోటీలను ప్రారంభం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండలం శాఖాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన పశు బల ప్రదర్శన పోటీలను ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే ఈ పశు బల ప్రదర్శన పోటీలతో గ్రామాలల్లో పండగ వాతావరణం నెలకొంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంతో ప్రేమతో పశువులను పోషించే పశుపోషకులను ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన పోటీదారులు బాధపడకుండా లోపాలను సరి చేసుకొని మరో పోటీలో విజయం సాధించేలా కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, గోవిందు నాయుడు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సీతారాముల కల్యాణ వేడుకలు..





నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో , బ్రహ్మగిరి ఆలయంలో మండల పరిధిలోని కొట్ర గ్రామ పంచాయతీ బుడ్డోనిపల్లి శ్రీ కోదండ రామాంజనేయ స్వామి దేవాలయంలో, బొల్లంపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కుప్పగండ్ల తదితర గ్రామాలలోని ఆలయాల వద్ద సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ర గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డోనిపల్లి శ్రీ కోదండ రామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.కోలాటం కార్యక్రమాలు భక్తులను అలరించాయి. బొల్లంపల్లి ఆలయంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు శిరీష బి శ్రీనివాసచారి దంపతులు కళ్యాణ వేడుకలు నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి , కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ మనీలా సంజీవ యాదవ్, ఆర్య వైశ్య మహ సభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, రాజేష్ రెడ్డి, జగల్ రెడ్డి, శశిపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, వెంకట్ నారాయణరెడ్డి ,నరసింహారెడ్డి, రాజిరెడ్డి, నిహార్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, జగత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెరుమాండ్లపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామ ప్రజలు కన్నుల పండుగగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని సీతారామ కళ్యాణం తిలకించారు.కార్యక్రమం లో బయ్యాపు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సింగారం వెంకటయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ రావు, బయ్యాపు విష్ణువర్ధన్ రెడ్డి, రవినాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

మహబూబ్‌నగర్ డెస్క్ : నవాబ్‌పేట మండలంలోని చౌడూరు గ్రామ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం చౌడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు.శ్రీరాముని కళ్యాణంలో పూజలో కూర్చుని తీర్థ ప్రసాదాలు ఏర్పాటుచేసి భక్తులకు ప్రజలకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ ఆర్మీ కృష్ణయ్య, ఎస్ శ్రీశైలం గౌడ్ రామస్వామి ఎస్ ఆంజనేయులు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ సి గోపాల్ సి సత్యం, అభిరామ్, జిల్లల భీమయ్య ,రఘురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ : మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవలు ముఖ్యఅతిథి మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, వీరితో పాటు మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ ...సీతారాముల కళ్యాణం అనేది కేవలం దేవతల వివాహ మహోత్సవం మాత్రమే కాదు. ఇది మన సంస్కృతిలో, సంప్రదాయాల్లో ఒక గొప్ప అధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక. ధర్మ మార్గం, నిజాయితీ జీవితం, దాంపత్య పవిత్రత వంటి విలువలు ఇందులో బోధించబడతాయి.ఇంటి నుంచి ప్రారంభమయిా మంచి మార్గం, కుటుంబం ద్వారా సమాజానికి ధర్మ స్థిరత్వం ఏర్పడుతుంది. రాముడు, సీతమ్మల జీవితం మనకు ఎన్నో బోధలు ఇస్తుంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో భారతీయ సంస్కృతి కార్యక్రమాల ద్వారా యువతలో భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెరగాలి.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆశిస్తున్నామని. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని తిలకించారు.



